BHARATH SAMACHAR DIGITAL

19, నవంబర్ 2025, బుధవారం భారత్ సమాచార్

శ్రీ వస్తవ్ గురుకులం చట్టబద్ధమే: ఎంఈవో



భారత్ సమాచార్.నెట్, మెదక్: నర్సాపూర్ పట్టణంలో కొత్తగా ఏర్పాటైన శ్రీ వస్తవ్ గురుకుల పాఠశాలను ఎంఈవో తారాసింగ్ సోమవారం తనిఖీ చేశారు. సంగారెడ్డి మార్గంలో ఉన్న ఈ పాఠశాల ఎన్వోసీ రిజిస్టర్‌తో పాటు, రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పాఠశాల నడుస్తోందని స్పష్టం చేశారు. నీరు, ఇతర అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, పాఠశాలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పత్రాలు ఉన్నాయని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar